రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
M : akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష డైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనుగొండ సతీష్ సెల్ : 6333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్స్‌రెడ్డి సెల్ : 9059188532

T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక

రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు, దస్తావేజుల నకల్, మార్కెట్ వాల్యు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.

పబ్లిష్ : తెలంగాణ | బుధవారం 04 -06-2025 | సంపుటి : 01 సంచిక :175 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla

# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్




- వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష
- వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు

హైదరాబాద్,జూన 3(ఆకాంక్ష న్యూస్) : అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు

మిగతాది 2 లో...

## అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన

ఆర్థిక కష్టాలుఉన్నా అభివృద్ధి ఆగడం లేదు

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం,జూన్ 3(ఆకాంక్ష న్యూస్) : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎన్నో ఆర్థిక కష్టాలు ఉన్నా అభివృద్ధి పనులు ఆపకుండా, ప్రజలకు సంక్షేమ పథకాలు నిరాటంకంగా అందిస్తామని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి ఇప్పటివరకు రూ.6,500 కోట్లు- చెల్లిస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా రైతుల విషయంలో ప్రభుత్వం పెద్ద పీట వేసిందని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రూ.17,000 కోట్లు- రుణమాఫీ చేసిన దానికంటే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే రూ.21,000 కోట్లు- మాఫీ చేసి 25 లక్షల 65 వేల మంది రైతన్నలకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. అంతేకాదు,

మిగతాది 2 లో...

## సోషల్ మీడియా ప్రొఫైల్ ఉండాల్సిందే

- లాక్ చేసినా అనుమానాస్పద కేసుగా పరిశీలన
- వీసా నిబంధనల్లో పేర్కొన్న అమెరికా



వాషింగ్టన్,జూన 3(ఆకాంక్ష న్యూస్) : హార్వర్డ్ యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తామని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల తెలిపారు. ఈ మేరకు మార్గదర్శకాలను వివిధ దేశాల్లోని అమెరికా ఎంబసీలకు పంపించారు. సోషల్ మీడియాలో లేని వారు, తమ అకౌంట్‌లను బయటి వారు చూడకుండా ఆంక్షలు పెట్టేవారి వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అంటే, సోషల్ మీడియాలో లేని దరఖాస్తుదారులను కాన్సులార్ అధికారులు అనుమానాస్పదులుగా, తప్పించుకుని తిరిగే వారిగా భావించే ప్రమాదం ఉందని పరిశీలకులు అంటున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్‌లు, గెస్ట్ స్పీకర్లు, టూరిస్టులు.. ఇలా హార్వర్డ్‌ను సందర్శించాలనుకునే వారందరికీ తాజా నిబంధన వర్తిస్తుందని మంత్రి రూబియో తెలిపారు. విదేశీయుల విషయంలో అమెరికా నిబంధనలు మరింత

మిగతాది 2 లో...

## ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్

భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వెల్లడి

సర్వేయర్లను నియమించి భూముల సర్వే

గత పదేళ్లపాటురైతులు నాని ఇబ్బందులుపడ్డారు

ఎర్రుపాలెం రెవెన్యూ సదస్సులో మంత్రి తుమ్మల

ఖమ్మం,జూన్3(ఆకాంక్ష న్యూస్) : మనుషులకు ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం సదస్సుకు మంత్రులు

మిగతాది 2 లో...

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం

వారికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుంది

అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే

మంచి మార్పు దివఘా విద్యార్థులు కృషి చేయాలి

డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్



హైదరాబాద్,జూన్3(ఆకాంక్ష న్యూస్) : అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే

మిగతాది 2 లో...

## రైతులకు రక్షణగా భూభారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



ఖమ్మం,జూన్3(ఆకాంక్ష న్యూస్) : రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మిగతాది 2 లో...

## అధికారంలో లేకుంటే ఆవిర్భావంలో పాల్గొనరా

- బిజెపి-బిఆర్ఎస్ కుట్ర రాజకీయాలపై జవాబివ్వండి
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్,జూన్3(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పండగలా నిర్వహించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జూన్ 2న భారాస మాత్రమే ఈ వేడుకలను నిర్వహించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గుర్తుంటుందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూన్ 2న కేసీఆర్ బయటికి రాలేదు. కనీసం అమరవీరులకు నివాళు లర్పించలేదు. కేటీఆర్ అమెరికాకు వెళ్లారు.. ఆయనా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనలేదు. అధికారం లేకపోతే ఈ వేడుకల్లో పాల్గొనరా,అధికారం

మిగతాది 2 లో...

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు:దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం

- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,జూన్ 3(ఆకాంక్ష న్యూస్) : గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి

మిగతాది 2 లో...

## అధికారంలో లేకుంటే ఆవిర్భావంలో పాల్గొనరా

ఇవ్వకుంటే ప్రజల్లోకి వచ్చేది లేదని భారాస నేతలు ఒక సంకేతం ఇచ్చారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది. గతంలో భారాస ప్రభుత్వం రుణమాఫీని సక్రమంగా ఎప్పుడూ పూర్తి చేయలేదని ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని ఎమ్మెల్సీ కవిత లేఖలో పేర్కొందని ఆది శ్రీనివాస్ తెలిపారు. పొత్తు పెట్టుకోకుండా ఉండటానికి బీఆర్ఎస్ ఉండాలి కదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కేడర్‌ను మభ్య పెట్టేందుకే మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలిసి కాంగ్రెస్‌ని దొంగదెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. కవిత చెప్పిన దెయ్యాలు ఎవరో హరీష్‌రావు సమాధానం చెప్పాలని అన్నారు. పార్టీ ఇంటర్నల్ విషయాలు బయటకి చెప్పిన కవితపై చర్యలు తీసుకుంటారా అని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్‌కి అధికారం లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కూడా చేయరా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకపోతే వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీ-వల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. రాజన్న ఆలయంలో కోడెల మృతిపై సమీక్ష చేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలం వ్యాధుల వల్ల కోడెలు చనిపోవడం బాధాకరమని తెలిపారు. కొందరు భక్తులు పాలు కూడా మరువని కోడెలను తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. పాత ఆలయం, పాత మండపాలు యధావిధిగా ఉంటాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు:దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం

రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ పాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రొఫైల్ ఉండాల్సిందే

కఠినం చేయనుందనే దానికి సంకేతంగా తాజాగా రూల్స్‌ను భావించాలని పరిశీలకులు చెబుతున్నారు. వీసా ఇంటర్వ్యూలకు సంబంధించి భద్రతా ప్రమాణాల పునఃపరిశీలన కోసం ఉద్దేశించిన పైలట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నిబంధనలను అమెరికా రూపొందించింది. ఈ నిబంధనలపై న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానంతో ఎవరికీ ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక కం-టె-ంట్ పోస్టు చేయడంతో పాటు- ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా లేకపోయినా అభ్యర్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ హద్దులను అతిక్రమించేలా తాజా నిబంధనలు ఉన్నాయని విమర్శిస్తున్నారు.

## అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన



రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందించిన ఘనత కూడా ఇందిరమ్మ ప్రభుత్వదేనన్నారు. రైతు భరోసా పథకాన్ని గత ప్రభుత్వంతో పోలిస్తే మరింత మెరుగైన విధంగా అమలు చేశామన్నారు. త్వరలోనే మళ్లీ రైతులకు రైతు భరోసా అందించనున్నట్లు- ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన మొత్తం రూ.8.19 లక్షల కోట్ల అప్పుల బాధ్యతను తమ ప్రభుత్వం మోస్తూనే, రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల సంక్షేమం అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన పేదవారికి విడతల వారిగా 'ఇందిరమ్మ ఇళ్లు' నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా, ప్రజల మద్దతు లేకుండా రాజకీయంగా హడావుడి చేసే నేతలకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని, ప్రజలే వారిని తిరస్కరిస్తారని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముజ్జుగూడెంలో ఏర్పా-టైన పశువైద్యశాల నిర్మాణం, విధులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.



# రైతులకు రక్షణగా భూభారతి చట్టం



తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హాయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

# ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల సదస్సులో మాట్లాడుతూ.. కంప్యూటర్ లో భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వస్తాయని, లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులను నిమమిస్తున్నామని, రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. భూమి సమస్యలకు పరిష్కారాలు అభించక పదేళ్లపాటు రైతులు ఇబ్బంది పడ్డారని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు రూ. 7600 కోట్లు- చెల్లించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ ఇచ్చే స్థితిలో కూడా లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు రైతులకు అన్ని వనరులు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, అధికారులను అక్కడికే వెళ్లొద్దని ఆదేశించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపోయిన రైతులకు నేరుగా పరిహారాలు అందించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రికీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్రం 2,500 కోట్లు- ఆపేయడాన్ని విమర్శించారు. గతంలో రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా 2014లో ప్రకటించి 2018లో సగం మందికే చెల్లించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రూ. 40,683 కోట్ల వ్యయం చేసి, మద్దతు ధరలు కల్పించిందన్నారు. సన్న రకాలకు ఎకరాకు రూ. 500 బోనస్ ప్రకటించి, పీడీఎస్ ద్వారా పంపిణీ ద్వారా పేద రైతులకు మేలు చేసినట్లు వివరించారు. కందులు, సోయాబీన్, జొన్న వంటి పంటల దిగుబడుల పరిమితిని పెంచి ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు భీమా కొనసాగిస్తూ, 2023 కంటే ఎక్కువ మంది రైతులను భీమా పరిధిలోకి తీసుకురాగలిగామని చెప్పారు. రైతుల ప్రీమియంలను కూడా ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, డ్రిప్ పరికరాల పంపిణీ వంటి అన్ని పథకాలు పునరుద్ధరించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రైతు పేరుతో విషప్రచారం చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. గత పదేళ్లలో రైతు సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిందించడం సిగ్గుచేటన్నారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శుభసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని, చెరువులు రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దేశ చరిత్రలో నిలచిపోతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారని, తమకు రాజకీయం, అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతాంగానికి రూ. 36 వేల కోట్లు వారి అకౌంట్లలో వేశామన్నారు. అనవసరమైన ఖర్చులు తగ్గించి క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనేది తమ అందరి కోరిక అని, నిక్కచ్చిగా నిర్భీతిగా ధైర్యంగా పాలన చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రహదారుల నిర్మాణం, విశాలమైన రహదారుల నిర్మాణంతో అభివృద్ధి సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. దేశచరిత్రలో భూ భారతి చట్టం నిలవబోతోందని, భారత దేశంలో అత్యధిక పంట పండించింది తెలంగాణ రైతాంగమని, దేశానికి అన్నం పెట్టేది రైతాంగమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు.

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

# అధికారం ముసుగులో దాష్టీకం...

- ఒంగోలు పోలీసుల పాకిన వేధింపులు
- మహిళపై అసభ్య ప్రవర్తన, వీడియో వైరల్



**ఒంగోలు(ఆకాంక్ష న్యూస్) ::** పోలీసుల అధికారం ముసుగులో దాష్టీకాలు ఆగడం లేదు. తెనాలిలో ముగ్గురు యువకులపై నడిరోడ్డుపైనే జరిగిన పోలీసు దాడి ఘటన మరువకముందే మరో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. ఈసారి సంఘటనా స్థలం ప్రకాశం జిల్లా మద్రిపూడి మండలం, బాధితులుఓ సాధారణ కుటుంబం. అలయాలలో వరుస దొంగతనాల నేపథ్యంలో, స్థానిక ఎస్సై రమేశ్‌బాబు తన బృందంతో కలిసి కొండపి మండలం జూళ్లపాలెం గ్రామానికి వెళ్లారు. అక్కడ కిరాణ దుకాణం నిర్వహిస్తున్న కొండలరావు ఇంటి వద్దకు చేరుకుని సీసీ కెమెరా ఫుటేజీ చెక్ చేయాలంటూ అతని చెల్లెలు, పిల్లల్ని అడిగారు. స్పందనగా మహిళ తన అన్నయ్య ఊరిలో లేరని పేర్కొంటూ, ఫోన్‌లో మాట్లాడించే ప్రయత్నం చేశారు. ఫోన్ ద్వారా మాట్లాడిన కొండలరావు, తాను ఇంట్లో లేని సమయంలో పోలీసులు ఇంట్లోకి రావడం తగదని స్పష్టం చేస్తూ, సాయంత్రం వచ్చిన తరువాతే ఫుటేజీ ఇవ్వగలనన్నారు. గతంలో తన ఫిర్యాదును పట్టించుకోకుండా నిందితులకు మద్దతుగా నిలిచిన ఇదే ఎస్సైపై నమ్మకం లేదని, అక్రమంగా గంజాయి పెట్టి కేసు బనాయించే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. అందుకే గ్రామస్తుల సమక్షంలో మాత్రమే తన ఇంట్లోకి రావాలని అభ్యర్థించారు. కానీ ఈ సమాధానంతో ఆగ్రహించిన ఎస్సై రమేశ్‌బాబు, "నువ్వు నాకు అనుమతి ఇచ్చేది ఏంటి?" అంటూ మండిపడి, బలవంతంగా ఇంట్లోకి చొరబడ్డారు. అతన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన కొండలరావు చెల్లెలను రెండు చేతులతో పక్కకు తోసేశారు. అంతేగాక, అక్కడే ఉన్న చిన్నారులను వేళ్లు చూపిస్తూ బెదిరించారు. "నా పని నేను చేస్తా, మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి" అంటూ హెచ్చరించారు. తర్వాత సీసీ టీవీ డీవీఆర్‌ను స్వాధీనం చేసుకుని వెళ్లిపోయిన ఎస్సైపై కొండలరావు స్థానిక సీఐకి ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన ఇంట్లోనే ఉన్న సీసీ టీవీ కెమెరాలో రికార్డయినట్టు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసుల వ్యవహారశైలిపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక మహిళపై ఈ తరహా దౌర్జన్యం, కుటుంబ సభ్యులపై బెదిరింపులకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఎంతకాలం ఇలా విచక్షణారహితంగా ప్రవర్తిస్తారు అనే చర్చ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జోరందుకుంది.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన



**హన్మకొండ (ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడిప్పుడే సొంత పార్టీ కార్యకర్తలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ప్రశ్నించడం ప్రారంభించారు. తాజాగా హనుమకొండ జిల్లాలోని ఐనవోలు మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలే నిలదీశారు. అర్హులైన వారి పేర్లు లేకుండా, ఇప్పటికే ఇండ్లు, భూములు ఉన్న వారి పేర్లు లిస్టులో రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "అర్హులైన పేదలు మళ్లీ నిరీక్షణలో ఉండాల్సి వస్తోంది. దీనిపై వెంటనే పునఃసమీక్ష (రీసర్వే) చేపట్టి నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలి" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల ఈ వ్యతిరేకత ప్రభుత్వ తీరుపై స్పష్టమైన అద్దం పట్టిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

# పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి: ఎంఈఓ రాజయ్య



**సుల్తానాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని మండల విద్యాధికారి (ఎంఈఓ) రాజయ్య తెలిపారు. మంగళవారం ఐతరాజుపల్లి గ్రామంలో జరిగిన "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎస్‌జీటీ యూనియన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నాలుగో రోజుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎంఈఓ రాజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యాసంస్థలకు కల్పిస్తున్న సదుపాయాలను ఉపాధ్యాయులు, గ్రామస్తులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు పూసాల రజని తన కుమార్తెను తానే పనిచేస్తున్న అదే పాఠశాలలో 5వ తరగతిలో చేర్చుకోవడం విశేషం. ఇది ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా వైకే ఫౌండేషన్ సభ్యులు సాయి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూమేష్, ఎస్‌జీటీయూ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆకుల కిషన్, తుల సుధాకర్ రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఊకంటి విజేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బారాజు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనె సత్యం, ఉపాధ్యాయులు రవీందర్, ఆంజనేయులు, పరశురాం, శ్రీలత, జయలు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా నల్లబెల్లిలో బడిబాట కార్యక్రమం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నల్లబెల్లి మండలంలోని కొండైల్‌పల్లి గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తల్లిదండ్రులను కలసి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలంటూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడుత రాజేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక ఉచిత సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల యూనిఫాంలు, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు లభిస్తాయని వివరించారు. అంతేగాక, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, అనుభవజ్ఞులైన అర్హత గల ఉపాధ్యాయులచే బోధన జరుగుతోందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యాపై నమ్మకం పెట్టి విద్యార్థులను చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భూమి హక్కుల సమస్యల పరిష్కారానికి భూభారతి సదస్సులు



**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూమి హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు. పెద్దపల్లి మండలంలోని రంగాపూర్, భోజన్నపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన భూభారతి సదస్సులను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్యతో కలిసి సదస్సు ప్రాంగణాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్, రైతులు మరియు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను తాను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భూములపై హక్కులు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు, రైతులు ఆధారాలతో కూడిన దరఖాస్తులను సమర్పిస్తే, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకొని పూర్తి స్థాయి భూమి హక్కులను కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాల్లోని ప్రజలు, రైతులు వినియోగించుకొని తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్, నాయిబ్ తహసీల్దార్ విజేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు భానుకుమార్, వెంకటరాజిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పోడు భూములపై అక్రమ కేసులు...

## అటవీ శాఖ దౌర్జన్యాలను ఖండించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**ఆసిఫాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కోమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీ రైతులపై అటవీ శాఖ అధికారులు అక్రమంగా కేసులు నమోదు చేసి, వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం చేశారు స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆదివాసీ హక్కుల కోసం నిర్వహించిన నిరసన దీక్షకు మద్దతు తెలిపిన ఆమె, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన దీక్షను ఆదిమ, గిరిజన భూరక్షణ పోరాట కమిటీ, రాజ్ గోండ్ సేవా సమితి, గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గిరిజనులపై జరుగుతున్న అణచివేతను ఖండిస్తూ పెద్ద సంఖ్యలో ఆదివాసీ ప్రజలు, పోరాట సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు ఆదివాసీ హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తున్నారు. పోడు భూములు దక్కించుకునేందుకు పోరాడుతున్న గిరిజనులపై అటవీ శాఖ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతోంది. ఇది భౌతికంగా, మానసికంగా గిరిజనులను అణచివేయాలన్న కుట్రగా కనిపిస్తోంది," అని ఆరోపించారు. ఆమె మాట్లాడుతూ, ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. "జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన అమర వీరుడు కుమ్రం భీం ఆశయాలను ప్రభుత్వం మరిచిపోయింది. గిరిజన గ్రామాలకు రహదారులు, మౌలిక వసతుల కోసం అడిగితేనేం? అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదు," అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. "ఆదివాసుల హక్కుల కోసం ఎప్పుడూ అండగా ఉంటాను. అధికారులు తమ విధానాన్ని మార్చుకోవాలని గిరిజనుల జీవన విధానంలోకి జోక్యం చేసుకోకుండా శాంతియుతంగా ఉండాలి. లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం," అని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, పోరాట నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం గమనార్హం. ఆదివాసీ హక్కులు, భూమి, అరణ్య జీవన విధానాలపై మరింత స్పష్టతగా స్పందించాలని ప్రభుత్వం, అటవీ శాఖను డిమాండ్ చేశారు.

# గగ్గలపల్లి పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ



**నాగర్ కర్నూల్(ఆకాంక్ష న్యూస్) :** నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలోని పల్లె దవాఖానను జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ తనిఖీలు డాక్టర్ శరణప్ప నేతృత్వంలో, డాక్టర్ విపిన్ కార్తీక్, పి. గనిగేరు సంయుక్తంగా నిర్వహించారు. ఫిబ్రవరి నెలలో బృందం వర్చువల్‌గా పల్లె దవాఖాన సేవలపై సమీక్ష చేసిన నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో సేవల అమలు స్థితిని పరిశీలించేందుకు ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఫిబ్రవరిలో అంచనా వేసిన నాణ్యత ప్రమాణాల ప్రకారం సేవలు అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలిస్తూ, రికార్డులు, ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదైన డేటాను పరిశీలించారు. ప్రత్యేకంగా మాతా శిశు సంరక్షణ, అధిక రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులపై అందుతున్న మందుల పంపిణీపై గ్రామస్తులను ప్రశ్నించారు. ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న విధానాలు, వారి రికార్డు నిర్వహణను సమీక్షించారు. అలాగే కాలానుగుణంగా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు వంటి వ్యాధుల నివారణ కోసం ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మంజుల వాణి, పెద్దముద్దునూరు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ వాణి, డిపిఓ రేనయ్య, ఏవో అనంత చారి, క్వాలిటీ మేనేజర్ సంతోష్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పీలు ప్రీతి, డాక్టర్ నీరజ్, ఎంపీహెచ్ఈవో ఫసియుద్దీన్, పర్యవేక్షకురాలు జ్యోతి, ఆరోగ్య కార్యకర్త రాజవర్ధన్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా పట్టణంలో మొసలి కలకలం



**గద్వాల(ఆకాంక్ష న్యూస్) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని హమాలీ కాలనీలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఒక అనూహ్య ఘటన స్థానికుల్లో భయాందోళనను కలిగించింది. ఓ ఇంటి ఆవరణలోకి అకస్మాత్తుగా వచ్చిన మొసలిని చూసి కుక్కలు భయభ్రాంతులుగా మొరిగాయి. ఈ శబ్దాల నేపథ్యంలో మేల్కొన్న కుటుంబ సభ్యులు మొసలిని చూడగానే తలకిందులయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి సముదాయంగా మొసలిని జాగ్రత్తగా బంధించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని దానిని పట్టుకున్నారు. అనంతరం దాన్ని సురక్షితమైన ప్రాంతంలో వదిలివేయాలని నిర్ణయించారు.

### నారాయణపేట జిల్లాలో మొసలి దాడిలో రైతు మృతి....

ఇదే తరహాలో గత నెల 17న నారాయణపేట జిల్లాలోని కృష్ణ మండలంలోని కూసుమూర్తి గ్రామ శివారులో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిప్పన్న అనే రైతు భీమా నది వద్ద తన పొలానికి సాగునీటి కోసం మోటార్ ఫుట్‌వాల్‌ను మరమ్మతు చేయడానికి నీటిలోకి దిగిన సమయంలో, అక్కడే తాత్కాలికంగా తిష్టవేసిన మొసలి అతనిపై హఠాత్తుగా దాడి చేసి నీటిలోకి లాక్కెళ్లింది. ఈ దాడిలో తిప్పన్న ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఈ రెండు ఘటనలు ప్రజల్లో జంతు దాడులపై ఆందోళనను పెంచుతున్నాయి. నదుల పక్కన నివసించే ప్రజలకు అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. పశు, పక్ష్యాదుల కదలికలపై సకాలంలో సమాచారం అందించాలని కోరుతున్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినఆర్ఎస్ ప్రవీణ్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** అంబేద్కర్ పేరుచెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని రాజ్యాంగాన్ని తుంగలో తొకిన మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం పై నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పిసిసి అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పక్కదారి మళ్ళించారని ఆరోపించారు.కోడింగ్ విధానం పై ఏడాదికి 4 కోట్లు ఖర్చు చేశారు240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే 4 కోట్లు అవుతాయా..?మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తా అని...రెండు సంస్థల అనుమతి తీసుకున్నారు ఈ - టెండర్ ప్రక్రియ కూడా చేయలేదుఅంబేద్కర్ పేరు చెప్పి...దళిత విద్యార్థుల పేరు తో లూటీ చేశారన్నారు. ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదు ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించాలి ఐఐటీ.. జేఈఈ ఆన్లైన్ కోర్స్ కి 20 కోట్లు ఖర్చు పెట్టారు.. టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి లేదు.ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడింగ్ కి శిక్షణ ఇస్తున్నాంఉచితంగా నేర్పిస్తుంది ప్రభుత్వం కాగ్ ప్రభుత్వం నివేదిక కోరింది సమ్మర్ క్యాంప్ ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారు11 ఏండ్లలో ఎస్సి గురుకుల లో 100 శాతం ఆక్యుపెన్సీ లేదు..కానీ ఇప్పుడు సీట్లు అన్నీ భర్తీ అయ్యాయన్నారు..యూనిఫాం..దుప్పట్లు కూడా ఆర్ఎస్ ప్రవీణ్ వదిలి పెట్టలేదని దుయ్యబట్టారు.

# నైజీరియాలో జలవిలయం.. 700 మంది మృతి..!

**న్యూ డిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ఆఫ్రికా దేశం ను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాల కారణంగా సంభవించిన వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. నైగర్ రాష్ట్రంలోని మోక్వా పట్టణంలో భారీ వరదలతో మరణించినవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దాదాపు 700 వందల వరకూ ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా గురువారం ఉదయం అకస్మాత్తుగా కుండపోత వర్షం కురవడంతో దాదాపు ఐదు గంటల్లోనే భారీ వరద పట్టణాన్ని ముంచెత్తిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ వరదలకు ఇప్పటి వరకూ 200కి పైగా మృతదేహాలను గుర్తించారు. మరో 500 మంది ఆచూకీ గల్లంతైంది. వారంతా వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గల్లంతైన వారిలో ఎవరూ సజీవంగా ఉండే అవకాశం లేనందున సహాయక చర్యలు నిలిపివేస్తున్నట్లు స్థానిక అధికారి మూసా కాంబోకు విలేకరులకు తెలిపారు.నైగర్ రాష్ట్రంలో వాణిజ్యపరంగా మోక్వా కీలక ప్రాంతం. ఇక్కడ భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అకస్మాత్తుగా వరదలు ముంచెత్తడంతో ప్రాణ నష్టం అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే రెండు రోడ్లు, రెండు బ్రిడ్జీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. ఇక ఈ వదరలకు వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వందలాది ఇళు కొట్టుకుపోయాయి. అనేక మంది గాయపడ్డారు.

# మీరేమైనా చరిత్రకారులా..? క్షమాపణ చెబితే సరిపోయేది కదా..



**బంగలూర్ (ఆకాంక్ష న్యూస్) :** తమిళ స్టార్ కమల్ హాసన్ వివాదంలో చిక్కుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కమల్ వ్యాఖ్యలపై కర్ణాటక హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్య హక్కను ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు ఉపయోగించొద్దంటూ హెచ్చరించింది.ఈ వివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్‌లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కమల్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన రాబోయే చిత్రం థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కమల్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'క్షమాపణలు చెప్పకుండా కోర్టుకు వచ్చారా..?' అంటూ తీవ్రంగా మండిపడింది.'మీరు కమల్ హాసన్ కావొచ్చు.. ఎంత పెద్ద నటుడైనా కావొచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు మీకు లేదు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. నీరు, భూమి, భాష.. ఇవి ప్రజలకు ముఖ్యమైనవి. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఏ భాష మరొక భాష నుంచి పుట్టదు. మీ వ్యాఖ్యలతో కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. మీరేమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా..? ఏ ఆధారాలతో ఆ వ్యాఖ్యలు చేశారు..? కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు..? కేవలం క్షమాపణలే కద. ఈ వ్యవహారంలో ఒక్క క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది' అని న్యాయమూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుల్లో దోచుకున్న డబ్బుతో విదేశాల్లో సంబరాలు: మంత్రి సీతక్క



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కాళేశ్వరం విచారణ నిష్పక్షపాతంగా జరుగుతోందని మంత్రి సీతక్క తెలిపారు. నిజాయితీపరులు అయితే విచారణకు హాజరుకావాలని సవాల్ విసిరారు. మంగళవారం సీతక్క మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుల్లో దోచుకున్న డబ్బుతో విదేశాల్లో సంబరాలు చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ అవతరణ దినోత్సవం అమెరికాలో జరుపుకోవడం ఏంటి అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ లో నాలుగు స్తంభాల ఆట అధికారం కోసమే అని చురకలంటించారు. లిక్కర్ కేసును డైవర్ట్ చేసేందుకే బిఆర్ఎస్ డ్రామా ఆడుతోందని సీతక్క విరుచుకపడ్డారు.

# మచిలీపట్నం సంస్కృతిని దశదిశల ఇనుమడింప చేసే విధంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాము:మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :** మచిలీపట్నం సంస్కృతిని దశదిశల ఇనుమడింప చేసే విధంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మంగళవారం ఉదయం మంత్రివర్యులు నేతృత్వంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, శాప్ చైర్మన్, భైరవంచిత్రం పునీత్ కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ వరకు మసుల ఫెస్ట్ 2025 విజయవంతం కోరుతూ రెండు కిలోమీటర్ల పరుగు (2 కె రన్ )నిర్వహించారు. ఈ సందర్భంగా డిజె సౌండ్, మసులా ఫెస్ట్ ప్రోమో పాటలు, డాల్ఫిన్ వేషదారుల నృత్యాలతో నగరం దద్దరిల్లిపోయింది. డాల్ఫిన్ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలందరూ ముఖ్యంగా యువత ఉర్రూతలూగారు. లక్ష్మీ టాకీస్ వద్ద మంత్రివర్యులు స్వయంగా డాల్ఫిన్ వేషదారులతో చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరగనున్న మంగినపూడి బీచ్ ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాలను ప్రోత్సహించే విధంగా 2కే రన్ లో పాల్గొనేందుకు వచ్చిన భైరవం చిత్రం యూనిట్ హీరోలు నారా రోహిత్, మంచు మనోజు దర్శకులు విజయ్ కనకమెడల నిర్మాత శ్రీధర్ లను మంత్రి అభినందించారు.రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ మచిలీపట్నాన్ని ఒక పర్యాటక కేంద్రము సాంస్కృతిక కేంద్రం గానే కాకుండా ఆర్థికంగానూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగాను తీర్చిదిద్దేందుకు మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారన్నారు. ఉత్సవాల ద్వారా దేశవ్యాప్తంగా మచిలీపట్నం పేరు ప్రఖ్యాతులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. మంగినపూడి బీచ్ ఉత్సవాలలో బీచ్ కబడ్డీ, కయా కింగ్ వంటి జాతీయ క్రీడల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర ఆహ్వానం మేరకు సినిమా రంగం మీ వెంటే ఉంటామని చిత్ర యూనిట్ ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. సినిమా దర్శకులు కనకమెడల విజయ్ మాట్లాడుతూ బీచ్ ఉత్సవాలను విజయవంతం చేయడానికి విచ్చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భైరవం చిత్రాన్ని కూడా విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సినీ హీరో మంచు మనోజ్ మాట్లాడుతూ మంగినపూడి బీచ్ ఉత్సవాలలో పాల్గొనేందుకు మచిలీపట్నం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఒకప్పుడు భారతదేశంలోనే రెండవ ఓడరేవుగా బందరు కోర్టు విరాజిల్లిందన్నారు. మరలా ఆ పోర్టు నిర్మాణం చేపట్టిన ముఖ్యమంత్రికి వందనం అంటూ సెల్యూట్ చేశారు. శాప్ చైర్మన్ రవి నాయుడు క్రీడలకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నారన్నారు. సినిమా రంగంలో కూడా క్రీడలు నిర్వహించేందుకు ఎంతో ఆసక్తితో చర్చిస్తున్నారన్నారు. మరో సినీ హీరో నారా రోహిత్ మాట్లాడుతూ మంగినపూడి బీచ్ ఉత్సవాలకు టూ కే రన్ లో పాల్గొనాలని ఆహ్వానించినందుకు చాలా ధన్యవాదాలు అన్నారు.బీచ్ ఉత్సవాలను నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ధన్యవాదాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే అందరికీ తెలుస్తుందని, మచిలీపట్నానికి చారిత్రాత్మక వైభవం బ్రిటిష్ కాలం నాటి నుంచి ఈ పోర్టు నుండే అరుకుల రవాణా జరుగుతుండేవని తెలుస్తోందన్నారు. పోర్టును మరలా నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. మచిలీపట్నం చారిత్రాత్మక ప్రాంతమని ఇంకా అభివృద్ధి చెందాలన్నారు.ఎండను సైతం లెక్కచేయక 2 కే రన్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.అనంతరం మంత్రి కాగడాను వెలిగించి పట్టుకొని టూ కే రన్ లో ముందుకు సాగారు.ఈ 2కె రన్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, డిఎస్డివో ఝాన్సీ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ , కుంచె నాని, రొండి కృష్ణ తదితర అధికారులు అనదికారులు పాల్గొన్నారు.





# సముద్ర తీరంలో పోర్ట్, షిప్ మేకింగ్ యూనిట్ నిర్మించండి.

- కుంకలమర్రు కారంచేడు బ్రిడ్జి నిర్మాణానికి వినతి
- రహదారుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వండి
- రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే సాంబశివరావు

**మార్టూరు, (ఆకాంక్ష న్యూస్) :** చిన్నగంజాం సముద్ర తీర ప్రాంత అభివృద్ధి కోసం గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ మరియు షిప్ మేకింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు.ఈ మేరకు మంత్రి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమై వినతిపత్రం అందజేశారు. పోర్టులు షిప్పింగ్ హార్బర్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని, పోర్టు నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నగంజాం తీర ప్రాంతం లాజిస్టిక్స్, షిప్ మానుఫాక్చరింగ్‌కు అనువైన ప్రదేశమని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ఈ యూనిట్ ఏర్పాటు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని చెప్పారు.చిన్నగంజాం ప్రాంతం భౌగోళికంగా పోర్టు నిర్మాణానికి అనువుగా ఉండటంతోపాటు, సముద్ర రవాణా అభివృద్ధికి తోడ్పడుతుందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం (సాధ్యాసాధ్యాల) పై క్షేత్రస్థాయిలో అధ్యయనం నిర్వహించి నివేదిక తెప్పించిందని తెలిపారు. ఓడల తయారీ పరిశ్రమకు అన్ని అనుకూలతలు ఉన్నాయని పలు నివేదికలు వచ్చాయన్నారు. ప్రముఖ షిప్ మేకింగ్ కంపెనీలు ఇక్కడ పోర్టు నిర్మాణానికి ఆసక్తి చూపుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.ఈ ప్రతిపాదనలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సమావేశంలో చర్చిస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. అలాగే కేంద్ర స్థాయిలో ముందుకు తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే కుంకలమర్రు కారంచేడు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి అలాగే పలు రహదారుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరితో పాటు మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర లు ఉన్నారు.




# తుని ఉద్యమం కేసు పై అపీలు ఉపసంహరణ కాపుల విజయమే

**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :** కాపులను బీసీలుగా చేర్చాలని తునిలో జరిగిన బహిరంగ సమావేశం రోజు జరిగిన రైలు దగ్ధం కేసులో విజయవాడ రైల్వే మేజిస్ట్రేట్ కొట్టివేసిన కేసుపై హైకోర్టుకు అప్పీల్ చేయాలనే నిర్ణయం పై జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం ఇది రాష్ట్రంలో ఉన్న కాపులందరి విజయమని జై కాపు సేన రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మంగళవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా కాపులందరూ బీసీల్లో చేర్చాలనే ఉద్యమాన్ని ఎంతో కాలంగా జరుగుతుందని బాలాజీ అన్నారు. కూటమి ప్రభుత్వం కూడా కాపులను బీసీల్లో చేర్చే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కూడా బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ను కోరారు. నేటి కూటమి ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా కాపులే పునాదిరాళ్లని బాలాజీ అన్నారు. విజయవాడ రైల్వే కోర్టు కేసు కొట్టి వేసిన 30 రోజుల్లోపు ఆపిల్ చేయవలసి ఉండగా 18 నెలలు తర్వాత అవగాహన లేని కొంతమంది అధికారులు జీవోను తీసుకువచ్చి కాపులను గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టారన్నారు. విజయవాడ రైల్వే కోర్టు తీర్పు సుదీర్ఘంగాఉందని సాక్షాలు పెట్టడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని కేసు కొట్టివేసిన సంగతి తీర్పులో చక్కగా వివరించారని బాలాజీ అన్నారు. ఏది ఏమైనా కాపుల కోసం చేసే ఉద్యమంలో అందరం కలిసికట్టుగా ప్రయాణం చేయాలని కాపుకులానికి న్యాయం జరిగే విధంగా అందరు కృషి చేయాలని బాలాజీ పిలుపునిచ్చారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని ఉప ముఖ్యమంత్రిని జై కాపుసెనా ఆధ్వర్యంలో కమిటీ కలిసి కాపులను బీసీల్లో చేర్చే విధంగాను, ఐదు శాతం రిజర్వేషన్ కొరకు, కాపు కార్పొరేషన్ కు డైరెక్టర్లు నియమించి నిధులు కేటాయించడానికి ఏర్పాటు చేసినట్టుగా బాలాజీ తెలియజేశారు. ఇటీవల మంగళగిరి , కాకినాడలో జరిగిన రాష్ట్ర జై కాపుసేన మీటింగ్లో పలు తీర్మానాలు కాపులు సంక్షేమం కోసం చేయడం జరిగిందని బాలాజీ తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు చినబాబు బసవ ఆధ్వర్యంలో కాపుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్టు తెలియజేశారు.



# తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు చేశాం:ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

- జగన్ పాలనలో ఐదేళ్లు ప్రజలకు నరకం...
- వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ దే..
- కుంభకోణాల నుంచి దృష్టి మళ్లించడానికి జగన్ డ్రామా
- జగన్ కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచారు



**(ఆకాంక్ష న్యూస్) :** జగన్ పాలనలో ఐదేళు ప్రజలు నరకం చూశారనీ వెన్నుపోటు దినోత్సవం అంటూ కొత్త నాటకం ఆడుతున్న మహా ఘనుడు జగన్, గొడ్డలిపోటుతో సొంత బాబాయిని హత్యచేసిన సంగతి అందరికి తెలుసునని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.వెన్నుపోటు రాజకీయాలలో జగన్ సిద్ధ హస్తుడని మండిపడ్డారు. గంజాయి ముఠాను పరామర్శించడానికి జగన్ తెనాలి రావడం సిగ్గుపడాల్సిన అంశమని,పరామర్శ పేరుతో జగన్ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. సంఘవిద్రోహ కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తుల వద్దకు వెళ్లి పరామర్శించడం దారుణమని ఏలూరి మండిపడ్డారు. "జగన్ అలాంటి శక్తులకు అండగా నిలుస్తూ, వారికి నైతిక మద్దతు ఇస్తున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదకరం అని పేర్కొన్నారు. ప్రజలే వైసీపీకి తీర్పు ద్వారా గట్టి బుద్ధి చెప్పారని,అయినా కూడా జగన్ ఇంకా అహంకారంతో వెన్నుపోటు పాటలు పాడుతూ తిరుగుతున్నారన్నారు. వెన్నుపోటు.. గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దేనన్నారు. జగన్ ముఠా..కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతునారన్నారు.ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు చేశామన్నారు. జగన్ సర్కార్ ఐదేళ్లల్లో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్ లో జగన్ తాతరాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన నురాజారెడ్డి కబ్జా చేశాడని బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యాజమాని అయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ ని అడ్డం పెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడని చెప్పారు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి ఫౌం శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడన్నారు.ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడన్నారు.ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని పేర్కొన్నారు.ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని ,మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడని అన్నారు.మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడని, అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడని,బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడన్నారు.

**తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు :...**

మొదటి నెలలోనే రూ. 4వేలు పింఛన్ పెంచి అమలు చేశాం. నెలకు రూ.2720 కోట్లు.. ఏడాదిలో రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని గుర్తు చేశారు.దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటికి కోటి సిలిండర్లు ఇచ్చాం. ఈ పథకంకోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టాం, ఇప్పటికి రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగుచేశాం, మళ్లీ వర్షాలు వచ్చాయి. దెబ్బతిన్న రోడ్లను బాగుచేస్తాం. ఇదినిరంతరం ప్రక్రియ అని గత ప్రభుత్వం లా వదిలెయ్య లేదన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశామన్నారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారారూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అందజేశామని తెలిపారు. 203 అన్న క్యాంటీన్లు తెరిచాం.. 21 దేవాలయాల్లో నిత్య అన్నదానం ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.చెత్త పన్ను రద్దు చేశాం. గత ప్రభుత్వం పన్ను వేసింది కానీ...83 లక్షల టన్నుల చెత్త తీయలేదన్నారు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు విడుదల చేశామని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయతీలకు కేటాయించినట్లు తెలిపారు. రూ.4500 కోట్లతో గ్రామాల్లో30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. 2025-26 బడ్జెట్ లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించామని, నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం, చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశాం,పవర్ లూమ్స్500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించామని స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు గాను మొత్తం రూ.98 వేలు సబ్సిడీ అందిస్తున్నామని, అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. సంక్షేమం -అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.అసలైన నటుడు జగన్ రెడ్డి వెన్ను పోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి సంక్షేమాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత ప్రజలదేనని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం ఫెన్సింగ్ కూల్చివేసి కబ్జాకు యత్నం

## స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటుకు యత్నం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు
- ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం

**శేరిలింగంపల్లి, (ఆకాంక్ష న్యూస్) :** శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా



ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు.స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టాగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల



స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విధ్వంసకర పాలన నుండి ప్రజలు విముక్తి పొంది నేటితో ఏడాది పూర్తి:యలమంచిలి

**కంకిపాడు, (ఆకాంక్ష న్యూస్) :** అను నిత్యం దాడులు, దౌర్జన్యాలు, అక్రమాలు, ఆక్రమణలు, అత్యాచారాలతో అట్టుడికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు, సంక్షేమంతో కూడిన సర్వతోముఖాభివృద్ధికి పేరు గాంచిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి భాగస్వామ్య పక్షాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, తమకు తాముగా ప్రశాంతమైన, జనరంజక ప్రజా ప్రభుత్వ పాలనను గట్టిగా కోరుకున్న ఫలితమే సరిగ్గా ఏడాది క్రితం రికార్డు స్థాయిలో కూటమి పక్షాల ఘనవిజయానికి కారణమని కంకిపాడు మండల %టఞూ% సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు.గత జనరల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి నేటితో ఏడాది పూర్తయిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, గాడి తప్పిన వ్యవస్థలు, ఛిద్రమైన ఆర్థిక పరిస్థితి, ఉపాధిపై భరోసా కోల్పోయిన యువత, ఇలా ఎంతో గడ్డు పరిస్థితిలో కొలువు దీరిన కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణే ఏకైక లక్ష్యంగా కేంద్రంలోని %చీణూూ% పెద్దలతో చక్కని సమన్వయంతో జనరంజక పాలనను అందించిందని కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, యువ నాయకులు నారా లోకేష్ బాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నుండి చక్కని మద్దతు లభిస్తోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ఇలాగే పదికాలాల పాటు పచ్చగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




# పుట్టిన రోజు వేడుకను రెల్లి కార్మికులకు అంకితం చేసిన నటుడు వేముల అశోక్



**గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :** పుట్టిన రోజు అంటే స్నేహితులు, బంధువులతో సంబరాలు జరుపుకోవడం సాధారణం. కానీ గోదావరిఖనికి చెందిన బుల్లితెర నటుడు, సీనియర్ కళాకారుడు వేముల అశోక్ తన జన్మదినాన్ని ఒక విశేషమైన మానవీయ కార్యక్రమంగా మార్చారు. మంగళవారం గోదావరిఖనిలోని రెల్లి కార్మికులను ఒకచోట చేర్చి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్మికులకు నగదు సహాయం అందించి, వారి సేవలను ఆయన అభినందించారు. "దేశాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో సైనికులు విధులు నిర్వర్తిస్తే, సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి మానవ మలాన్ని శుభ్రం చేసే రెల్లి కార్మికులు కూడా సైనికులే" అని ఆయన వివరించారు. వీరి త్యాగాలను ఎలాంటి విలువలతోనూ కొలవలేమన్నారు. ఇలాంటి సేవలందిస్తున్న వారికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి గృహవసతి, పెన్షన్, పిల్లలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని అశోక్ సూచించారు. సమాజంలో వీరిని అవమానించకుండా గౌరవించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దయానంద్ గాంధీ, డాక్టర్ జేవీ రాజు, కొమ్మ కుమార్, నీరటి శంకర్, మేకల శ్రీకాంత్, ఫిరోజాన్, షరీఫ్, కన్నం రమేష్, ఫయాజ్, విజయ్, కొల్లూరు ప్రసాద్, దామెర శంకర్ తదితరులు పాల్గొన్నారు. వేముల అశోక్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. జన్మదినాన్ని ఇలా సామాజిక బాధ్యతతో జరుపుకోవడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# మహిళ మేడలోంచి గొలుసు లెక్కేళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు...

**నిజామాబాద్(ఆకాంక్ష న్యూస్) :** నిజామాబాద్ జిల్లా వినాయక నగర్లో మంగళవారం ఉదయం చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 300 క్వార్టర్స్ ఏరియా గోశాల ముందు సావిత్రి అనే మహిళ మెడలోంచి దుండగులు బంగారు పుస్తెలతాడు తెంచుకొని పరారయ్యారు.సావిత్రి తన ఇంటి ముందున్న వాకిలి ఊడుస్తుండగా, పల్సర్ బైక్పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడ నుండి రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు కొట్టి పరుగెత్తి పారిపోయారు. బాధితురాలు గట్టిగా అరవడంతో కూడ దుండగులు ఎవరికి చిక్కకుండా తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సావిత్రి ఫిర్యాదు చేసింది. ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ కేసు నమోదు చేసి దుండగులను పట్టుకోవడానికి ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దుండగుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం...



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.

# తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేకపోతున్నారు

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. వారు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజుల సమయం ఇస్తున్నానని.. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మంత్రి అన్నారు.తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేకపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విపక్షాలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అంతర్జాతీయ అతిథులు రాష్ట్రానికి వస్తే విమర్శలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ హరీష్‌రావు లకు సవాల్ చేస్తున్నా.. దీనిపై చర్చకు ఎక్కడకు రావాలి.. తెలంగాణ భవన్‌కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలో చెప్పాలన్నారు. రూ. 200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని.. ఖర్చు అయినట్లు నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలని మంత్రి సవాల్ చేశారు.

**వారం రోజులు టైమ్ ఇస్తున్నా...** కేటీఆర్, హరీష్‌రావు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజులు సమయం ఇస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మరోసారి ఆయన సవాల్ చేశారు.

# తనను సస్పెండ్ చేస్తే పార్టీ కే నష్టం




**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** తనను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయట పెడతానని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ మేరకు సోమవారం రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. తనకు పార్టీ నోటీసులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు ప్రచారం సాగుతున్నదని.. నోటీసులు కాదు.. కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు.ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచి తాను బయటకు వెళ్తానని.. సొంత పార్టీ నేతలను ఆయన హెచ్చరించారు. బీజేపీలో రాష్ట్ర నాయకత్వం వర్సెస్ రాజాసింగ్ వివాదం మరింత ముదురుతున్న వేళ.. ఆయన తాజా ప్రకటన కాషాయపార్టీలో మరోసారి కలకలం రేపింది.

# పేదలకు ఇందిరమ్మ ఇండ్లలో అన్యాయం జరుగుతోంది....



**ఖమ్మం (ఆకాంక్ష న్యూస్) :** పేదలకు కేటాయించాల్సిన ఇందిరమ్మ ఇండ్లు అనర్హుల చేతిలోకి వెళ్తున్నాయని, ఈ విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకుడు, ఎస్టీ సెల్ సింగరేణి మండలాధ్యక్షుడు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యుడు వాంకుడోత్ గోపాల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ వ్యవహారంపై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వెంకిట్యాతండా గ్రామ పంచాయతీకి 12 ఇండ్లు మంజూరవగా, అందులో చాలామంది అనర్హులు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొంతమంది నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పెత్తనాలు చలాయిస్తున్నారని ఆరోపించారు. డబ్బులు తీసుకుని పేదలకున్న హక్కును ధనికులకు కట్టబెట్టడం జరిగిందని మండిపడ్డారు. తాను గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నా, కమిటీ సభ్యుడిగా ఉన్న తనకు తెలియకుండానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని విమర్శించారు. పేదలకు న్యాయం జరిగేంత వరకు తాను పోరాటాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు విచారణ జరిపి అర్హులకే ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల విభజనపై అభ్యంతరాలకు అవకాశం : మున్సిపాలిటీ కమిషనర్



**ఖమ్మం(ఆకాంక్ష న్యూస్) :** ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల విభజనకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా, వాటిని ఐదు రోజుల లోపు మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తు రూపంలో తెలియజేయవచ్చని మున్సిపాలిటీ కమిషనర్ శ్రీ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేయబోయే వార్డుల విభజనపై రూపొందించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను కమిషనర్ విడుదల చేశారు. గతంలో ప్రభుత్వ ఉత్తర్వులతో 12 పూర్వపు పంచాయతీల సమ్మేళనంతో ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పాలనా సౌలభ్యం కోసం ఇటీవల బీఎల్‌ఓల సహకారంతో 32 డివిజన్లుగా విభజన చేపట్టినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన మ్యాపులు కూడా తయారు చేయబడినట్లు వివరించారు. ఈ ముసాయిదాపై ప్రజలకు అభ్యంతరాలు ఉంటే, దరఖాస్తుల రూపంలో తమ అభిప్రాయాలను తెలియజేయాలని కమిషనర్ సూచించారు.డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను జూన్ 4న స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ఎంపీలకు పంపిస్తారు. జూన్ 5 నుండి 11వ తేదీ వరకు ప్రజల అభ్యంతరాలను స్వీకరిస్తారు. అనంతరం, జూన్ 12 నుండి 16 వరకు ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరుగుతుంది. తుది ముసాయిదాను జూన్ 17న జిల్లా కలెక్టర్‌కు అందజేస్తారు. జూన్ 19న రాష్ట్ర మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్‌కు అప్రూవల్ నిమిత్తం పంపించనున్నారు. అప్రూవల్ వచ్చిన వెంటనే జూన్ 21న తుది డివిజన్ల వివరాలను అధికారికంగా ప్రకటిస్తారు.ప్రజలందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, తమ అభిప్రాయాలను నిర్ణీత గడువులోగా తెలియజేయాలని కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# కొండగట్టు ఆంజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



**జగిత్యాల(ఆకాంక్ష న్యూస్) :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం వేకువజామున నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి సాధారణ దర్శనాల్లో సుమారు మూడు గంటల సమయం పడుతుండగా, ప్రత్యేక దర్శనానికి రెండు గంటలు పడుతోందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.పెరిగిన భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయంలో పూజా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి. సామూహిక వ్రత మండపంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ వ్రతాలు, ఆంజనేయ స్వామికి అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి పూజ, హారతి వంటి శాస్త్రోక్త సేవలలో నిమగ్నమయ్యారు.భక్తుల రాకలో ఈరోజు మధ్యాహ్నం వరకు అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం సుమారు 25 వేల మంది ఆలయాన్ని దర్శించగా, దాదాపు 10 లక్షల పైగా ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికార వర్గాలు వెల్లడించాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు బలపరిచినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ట్రాఫిక్ జామ్ తలెత్తకుండా చర్యలు తీసుకొని, వాహనాలను రోడ్లకు ఇరువైపులా శ్రేణిగా పార్కింగ్ చేయ ఆరెంజ్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, పర్యవేక్షకులు సునీల్ గౌడ్, నీలా చంద్రశేఖర్, పోలీస్ శాఖ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు సమిష్టిగా పాలుపంచుకున్నారు.ఆలయ ప్రాంగణమంతా భక్తి శ్రద్ధలతో నిండిపోయి, కొండగట్టు అనుముని దీవులు అందుకోవాలని వచ్చిన భక్తులతో సద్భావనతో కళకళలాడింది.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి....



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంతో రామగుండం 13వ డివిజన్ లో రాణి రుద్రమ దేవి ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని నిర్వహించడంతో ఆదరణ సొంతం చేసుకుంది. ఈ శిక్షణ కేంద్ర నిర్వాహకుడు కటుకు ప్రవీణ్ తెలిపారు, మంగళవారం శిక్షణ శిబిర ముగింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.కుట్టు శిక్షణ శిబిరం 45 రోజుల పాటు కొనసాగింది. ఇందులో సుమారు 60 మంది మహిళలు ఉచితంగా కుట్టు నైపుణ్యాలు నేర్చుకున్నారు. "మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి. మహిళాభివృద్ధికి ఆర్థిక సహాయం ఎంతో అవసరం. అందుకే ఇలాంటి ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము" అని ప్రవీణ్ తెలిపారు.ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలు తమ భవిష్యత్తు పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, ఈ కేంద్రంలో ఉచిత అబాకాస్ తరగతులు కూడా ప్రారంభించబడ్డాయని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం అబాకాస్ విద్య ఎంతో కీలకమని భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ అధినేత నసీమా బేగం, శిక్షకురాలు రేష్మ, బస్తీవాసి మహిళలు మరియు స్థానికులు పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి సంతృప్తి వ్యక్తం చేశారు.రామగుండం 13వ డివిజన్ లో ఇలాంటి సామాజిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు మహిళల జీవితాలను మెరుగుపరుస్తున్నాయి

# గోవధకు పాల్పడిన చట్టరీత్యా శిక్షార్హులు:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :** గోవధకు పాల్పడిన, అందుకు తోడ్పడిన వారు చట్టరీత్యా శిక్షార్హులని, రానున్న బక్రీద్ సందర్భంగా జిల్లాలో గోవధగాని , గోవుల అక్రమ రవాణా గాని జరగకుండా నియంత్రించాలని, చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులు ఆదేశించారు.ఈనెల 7వ తేదీన బక్రీద్ పండుగ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో గోవధ నిషేధం పై సంబంధిత అధికారులతో స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ గోవద నిషేధము పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం గోవధను నిషేధించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా, డివిజన్, మండల గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కలిగే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా గో సంరక్షణ జంతు సంక్షేమ సంఘాల సభ్యులు గణేషు, కళ్యాణి రత్న సాయి, తెలంకాయల లీల కుమారి మాట్లాడుతూ పెడన గుడివాడ తదితర ప్రాంతాల్లో గోవధ జరుగుతున్నప్పుడు అడ్డుకుంటే బెదిరిస్తున్నారని, పోలీసులకు తెలిపినప్పటికీ సరిగా స్పందించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇకపై జిల్లాలో గోవధ గాని, గోవుల అక్రమ రవాణా గాని జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, గట్టినిగా ఉంచి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి గోవధను నియంత్రించాలన్నారు. సరిహద్దు చెక్పోస్టలో సరిగా తనిఖీలు చేయాలన్నారు.ధ్రువీకరణ పత్రం లేకుండా ఏ పశువును వధించరాదని ముఖ్యంగా గోవులు పాలు ఇవ్వకపోయినా, ఇతర పశువులు వ్యవసాయానికి పనికి రాకుంటే అటువంటి వాటిని వధించాలంటే ముందుగా పశుసంవర్ధక శాఖను సంప్రదించి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందన్నారు. పశువులను వధించాలంటే ఇంటిలో కాకుండా వదశాలలోనే వధించాలన్నారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ద్వారా అన్ని మసీదు కమిటీలకు గోవధ నిషేధం చట్టం గురించి అవగాహన కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అదనపు ఎస్పీ సత్యనారాయణ జిల్లా పశు సంవర్ధక అధికారి చిన్న నరసింహులు, డిపిఓ అరుణ, జిల్లా రవాణా అధికారి మనీషా తదితర అధికారులు గో సంరక్షణ గో సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సాగునీటి కాలువల పూడిక తీత, గుర్రపు డెక్క తూడు తొలగింపు పనులు తక్షణమే పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్




**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :** జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సాగునీటి కాలువల్లో పూడిక తీత, గుర్రపు డెక్క, తూడు తొలగింపు పనులు తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కృష్ణాజిల్లా నీటిపారుదల సలహామండలి 42వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, పెడన, పామర్రు నియోజకవర్గాల శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు.జిల్లాలో కాలువలకు ఈ నెల 10వ తేదీన సాగునీటిని విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారులు ప్రకటించగా, ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు కలుగజేసుకుని, నారుమడులు పోసుకునేందుకు రైతులు అందుకు సిద్ధంగా ఉన్నారా అని అధికారులను ప్రశ్నించారు. ఒకపక్క కాలువల్లో పూడికతీత పనులు, గుర్రపు డెక్క తూడు తొలగింపు పనులు పూర్తి కాకుండా కాలువలకు సాగునీరు విడుదల చేసి ప్రయోజనం ఏముందని ప్రశ్నించారు. ఈ విషయంపై సమావేశానికి హాజరైన నీటి సంఘాల అధ్యక్షుల అభిప్రాయాలను ఆయన కోరారు. తమ ఆయకట్టు పరిధిలోని కాలువల్లో పూడికతీత పనులు, కడుపు మొక్కల తొలగింపు మాత్రమే కాకుండా కాలువ కట్లకు గండ్లు కూడా పూడ్చవలసి ఉందని, ఆ పనులు పూర్తయ్యాకే నీటిని విడుదల చేయాలని పలు నియోజకవర్గాల నీటి సంఘాల అధ్యక్షులు కోరారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలోని ఏలూరు కాలువకు గండ్లు పూడ్చవలసిఉందని, దానితోపాటు గుర్రపు డెక్క, తూడు వంటి కలుపు మొక్కలను తొలగించకపోవడంతో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. ఆయా పనులను చేపట్టడానికి అధికారుల వద్ద ఉన్న ప్రణాళికలు ఏమిటని ప్రభుత్వ విప్ ప్రశ్నించారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలోని కాలువలు శివారు ప్రాంతం కావడం చేత సాగునీరు అందటం కష్టమని, ప్రధానంగా కృత్తివెన్ను మండలం పరిధిలోని ఆయుకట్టుకు సాగునీరు అందటం కష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో తమకు అనుకున్న సమయంలోనే సాగునీటిని విడుదల చేయాలని శాసనసభ్యులతో పాటు నీటి సంఘాల అధ్యక్షులు కోరారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలోని కొమరవోలు, మోపర్రు డ్రెయిన్ల పనులు పూర్తి కాలేదని, గండ్లు పూడ్చలేదని, ఈ నేపథ్యంలో రైతులే ముందుకు వచ్చి స్వయంగా పనులు చేసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని నిధులు కేటాయించాలని జలవనరుల శాఖ అధికారులను కోరారు. తమ నియోజకవర్గంలో నారుమడులు పోసుకునేందుకు 60 శాతం మంది రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్, నీటిపారుదల సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి కాలువ పనులకు సంబంధించిన టెండర్లు ఖరారు అయినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం పట్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న వారంలో పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ఈ మోహన్ రావు, ఈఈ కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు, నీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూషన్ కమిటీలు, బందరు, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బివిస్ హేలా షారోన్ తదితరులు పాల్గొన్నారు.

# చింతగట్టులో సంతాప సభ....

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా(ఆకాంక్ష న్యూస్) :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మావోయిస్టులపై చేపట్టిన ఆపరేషన్ కగార్ పేరుతో నిర్దోషులను బూటపు ఎన్‌కౌంటర్లలో హత్య చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని బంధుమిత్రుల సంఘం నాయకురాలు రమక్క తీవ్రంగా విమర్శించారు.గత నెల 21న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏలూరు నాగారం మండలం చింతగట్టు గ్రామానికి చెందిన యువకుడు రాకేష్ మృతి చెందాడు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామంలోని బీజీఆర్ గార్డెన్‌లో సంతాప సభ నిర్వహించారు. సభలో రాకేష్ తల్లిదండ్రులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొని కన్నీటి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రమక్క మాట్లాడుతూ, "మోడీ సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో అడవిలో నివసించే నిర్దోష గిరిజనులపై దాడులకు పాల్పడుతోంది. మావోయిస్టుల పేరిట యువకులను అక్రమంగా అరెస్ట్ చేసి, తర్వాత బూటపు ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరిస్తోంది. రాకేష్ ఈ ప్రభుత్వ దాడుల అని ఆమె పేర్కొన్నారు.సభలో పాల్గొన్న ప్రజాపంథా నాయకుడు శ్రీధర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం గిరిజనులను లక్ష్యంగా చేసుకొని బలవంతపు ఎన్‌కౌంటర్లకు పాల్పడుతోంది. ఇది ప్రజాస్వామ్యానికి ముసుగు వేసే కుట్రగా మేము భావిస్తున్నాం," అని అన్నారు. సభలో బలుపు సంఘం, స్టూడెంట్ యూనియన్, హ్యూమన్ రైట్స్ ఫోరమ్, సిపిఐ(ఎంఎల్) తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాకేష్ కుటుంబానికి న్యాయం కల్పించాలి, బాధ్యత వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలు కలిసికట్టుగా ప్రభుత్వ దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు



# ఘరానా దొంగల అరెస్టు....




**నిజామాబాద్(ఆకాంక్ష న్యూస్) :** నిజామాబాద్ జిల్లా పోలీసులకు మరో స్ఫూర్తిదాయక విజయంగా, హైదరాబాదుతో పాటు నిజామాబాద్ జిల్లాలో వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లాల ముఠాను అరెస్టు చేశారు. తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దోపిడీలు చేస్తున్న ముఠాలోని ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.పాత నేరస్థుడు మమ్మద్ ఆమేర్ నేతృత్వంలో ఏర్పడిన ఈ ముఠాలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఏడుగురు సభ్యులు చేరారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో కూడిన ఈ ముఠా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐదు పోలీస్ స్టేషన్లు మరియు ఆరో టౌన్ పరిమితులతో పాటు, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో మొత్తం 39 దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది.ఈ కేసు వివరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మంగళవారం కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ బృందాలు, ఏసీబీ రాజా వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో నిందితుల ముఠాను గుర్తించి అరెస్టు చేశాయి.అరెస్టైన నిందితుల్లో మహమ్మద్ అబ్దుల్ ఆసిఫ్, వసీం, సోహెల్, జావిద్ ఖాన్, రియాజ్, అలీ, ఆసిఫ్ ఖాన్ ఉన్నారు. వారి వద్ద నుంచి 15 తులాల బంగారు నగలతో పాటు నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు. ముఠాలోని మరో సభ్యుడు ఇప్పటికీ పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు.ఈ ఆపరేషన్‌లో నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, ఆరవ టౌన్ ఎస్ఐ వెంకట్ మరియు వారి సిబ్బంది అత్యుత్తమంగా పని చేశారని, వారికి ప్రత్యేక రివార్డులు అందజేశామని సీపీ పేర్కొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి:ఆర్డీవో గంగయ్య



**పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు గ్రామస్తులు కలిసి తమ భూ సమస్యలు, పాతపత్రాల వివరాలు, స్థల పూర్వాధికార పత్రాలు, పట్టాదారుల పేర్ల మార్పులు వంటి దరఖాస్తులను సమర్పించారు.ఆర్డీవో గంగయ్య ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూ రికార్డుల లోపాలు, హక్కు పత్రాల వివాదాలు, వారసత్వ హక్కుల బదలీలు వంటి సమస్యలకు సమగ్ర పరిష్కారం అందించేందుకు భూభారతి ఒక మంచి వేదికగా నిలుస్తోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నిహారిక, వహజతుల్లా తో పాటు పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. సదస్సులో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. అధికారులు కూడా సానుకూలంగా స్పందించి, తగినదిశగా పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ తరహా రెవెన్యూ సదస్సులు గ్రామ స్థాయిలో నిర్వహించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు సమీపానికి రావడం, సమస్యలు వేగంగా పరిష్కారం కావడం జరుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తాము:ఎంపి కేశినేని శివనాథ్

## రాయనపాడు లో మరిన్నీ రైళ్లు ఆగేవిధంగా కృషి చేస్తామన్న ఎంపీ కేశినేని శివనాథ్

- ఎమ్మెల్యే వసంత తో కలిసి పలు ప్రాంతాల్లో రైల్వే సమస్యలు పరిశీలన
- కొండపల్లి, రాయనపాడు రైల్వేస్టేషన్లను పరిశీలించిన ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని , ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం, (ఆకాంక్ష న్యూస్) :** అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద మైలవరం నియోజకవర్గంలోని రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి కావటంలో మైలవరం ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయింది. ఇదే విధంగా అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి కూడా కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని కొండపల్లి, రాయనపాడు రైల్వేస్టేషన్లను, ఆయా స్టేషన్లో పరిధిలోని సమస్యలను మంగళవారం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పరిశీలించారు. కొండపల్లి రైల్వే స్టేషన్ మొత్తం పరిశీలించిన ఎంపి కేశినేని శివనాథ్ స్టేషన్ మాస్టర్ తోపాటు, స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ రైల్వే స్టేషన్ లో రద్దీ తగ్గించి ప్రయాణికులను వేగంగా గమ్యస్థానాలకు చేర్చేలా రైల్వేశాఖ రాయనపాడు స్టేషన్ శాటిలైట్ స్టేషన్ గా అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద మోడల్ గా తీర్చిదిద్దిందన్నారు.రాయనపాడు రైల్వే స్టేషన్లో మూడు, నాలుగు నెంబర్ ప్లాట్ ఫామ్స్ కూడా రెడీ కాబోతున్నాయన్నారు. రాయనపాడు రైల్వే స్టేషన్ త్వరలో ప్రారంభం కాబోతుందని, ఇక్కడ మరిన్ని రైళ్లు ఆగేవిధంగా చూస్తామన్నారు .ఇక్కడినుంచి ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ . ఎంతో ప్రఖ్యాత చరిత్ర కలిగిన కొండపల్లి రైల్వేస్టేషన్ ను ఎంపి కేశినేని శివనాథ్ సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధికి దూరంగా వున్న కొండపల్లి రైల్వేస్టేషన్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు.ఇక రాయనపాడు రైల్వే స్టేషన్ లో ప్రధాన స్టేషన్ల తరహాలోనే సదుపాయాలు కల్పించారన్నారు. ప్లాట్‌ఫాంల నిర్మాణం, వెయిటింగ్ హాల్, టికెట్ కౌంటర్, స్టేషన్ మాస్టర్ గదిని నిర్మించారన్నారు.

### త్వరలోనే ఆర్.ఓ.బిల నిర్మాణం...

కొండపల్లి వద్ద లెవల్ క్రాసింగ్ (ఎల్.సి) 140 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (%=ాదీ%), ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు వద్ద ఎల్.సి 147 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (%=ాదీ%), నిర్మాణ పనులను అతిత్వరలోనే ఎంపి కేశినేని శివనాథ్ సహకారంతో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.

### కొండపల్లి ఎస్టీ కాలనీలో డ్రైనేజీ పరిశీలన...

కొండపల్లి ఎస్టి కాలనీ వద్ద రైల్వే లైన్ కింద డ్రైనేజీని కూడా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. పూడికను తొలగించక పోవడం వల్ల, అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల డ్రైనేజీ నీటితోపాటు వరదనీరు ఉప్పొంగి సమీప గృహాలు వరద ముంపునకు గురవుతున్న విషయాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఎంపి కేశినేని శివనాథ్ కి వివరించారు. రేపు జరగబోయే డి.ఆర్.ఎమ్ మీటింగ్ లో ఈ సమస్య ను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

### గొల్లపూడి ఆర్.ఓ.బి వద్ద డ్రైనేజీ పనుల పరిశీలన...

ఈ పర్యటనలో ముందుగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గొల్లపూడి ఆర్వోబి వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇక్కడ కొన్ని సాంకేతిక కారణాలవల్ల డ్రైనేజీ నీరు పారుదల సౌకర్యం సక్రమంగా లేదని గుర్తించారు. ఈ సమస్యను కూడా రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , మైలవరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) లతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ నియోజకవర్గంలో రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము:ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని

## ఎమ్మెల్యే బొండా తో కలిసి పలు ప్రాంతాల్లో రైల్వే సమస్యలు పరిశీలన

**ఎంపి కేశినేని కి పెండింగ్ లో వున్న ఆర్.యు.బి, ఆర్.వో.బి వివరాలు తెలిపిన ఎమ్మెల్యే బొండా**

**గుణదల డాన్ బాస్కో, దేవినగర్ -వాంబే కాలనీ రైల్వే కట్ట, దేవినగర్ -సింగ్ నగర్ మధ్య కట్ట , మధురానగర్ పప్పుల మిల్లు ప్రాంతాలు పర్యటన**

**రేపు డి.ఆర్.ఎమ్ సమావేశంలో సెంట్రల్ నియోజకవర్గంలోని రైల్వే సమస్యలు ప్రస్తావన**

**త్వరలో ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి ను కలవనున్న ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్) ::** సెంట్రల్ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో రైల్వేకి సంబంధించి పలు ఆర్.యు.బిలు, ఆర్.వో.బిలు పెండింగ్ వున్నాయి. ఈ నియోజకవర్గంలో నెలకొన్న రైల్వే సమస్యలన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తాను.త్వరలో పదిహేను రోజుల్లో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను, రైల్వే బోర్డ్ చైర్మన్ లను ఆర్.యు.బి., ఆర్.ఓ.బి లను మంజూరు చేయాల్సిందిగా కోరతామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి మంగళవారం నియోజకవర్గంలో నెలకొన్న రైల్వే సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు 1వ డివిజన్ గుణదల డాన్ బాస్కో ప్రాంతం, దేవినగర్ -వాంబే కాలనీ రైల్వే కట్ట, దేవినగర్ -సింగ్ నగర్ మధ్య కట్ట , మధురానగర్ పప్పుల మిల్లు ప్రాంతాల్లో పర్యటించారు. ఆర్.యు.బి, ఆర్.వో.బి లు లేక రైల్వే ట్రాక్స్ దాటేందుకు తాము పడుతున్న ఇబ్బందులు ఎంపి, ఎమ్మెల్యేలకు స్థానిక ప్రజలు చెప్పటంతో పాటు పరిష్కరించాల్సిందిగా వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో వున్నఅన్ని రైల్వే గేట్స్ కి ఆర్.యు.బి., ఆర్.వో.బిలు తీసుకువచ్చి ఆ పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తామన్నారు.రేపు జరగబోయే డి.ఆర్.ఎమ్ మీటింగ్ లో సెంట్రల్ నియోజకవర్గంలో పెండింగ్ లో వున్న రైల్వే సమస్యలపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.ఎమ్మెల్యే బొండా ఉమా 2014 సమయంలో సత్యనారాయణ పురంలో ఆర్.యు.బిలు, కంప్లీట్ చేయటం జరిగిందన్నారు. ముఖ్యంగా సింగ్ నగర్ కి పెరిగిన ట్రాఫిక్ రీత్యా రెండో ఫ్లై ఓవర్ చాలా అవసరం.ఈ రెండో ఫ్లై ఓవర్ అంశం అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు రైల్వే శాఖ తో ముడిపడి వుందన్నారు. కాబట్టి ఈ సమస్య ను కూడా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి సింగ్ నగర్ కి ట్రాఫిక్ సమస్య లేకుండా ఎమ్మెల్యే బొండా తో కలిసి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ రైల్వే జంక్షన్ గా కావటం వల్ల మెయిన్ రైల్వే లైన్లు విజయవాడ టూ హౌరా, వైజాగ్ టూ సికింద్రాబాద్, గూడ్స్ లైన్ అన్ని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మీదగానే వెళతాయన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గతంలో ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబునాయుడుతో పాటు రైల్వే అధికారుల దృష్టికి ఇక్కడ 6 ఆర్.వో.బి లు, 3 ఆర్.యు.బిలు అవసరమని ప్రతిపాదించినట్లు తెలిపారు. గతంలో 2014 నుండి 2019 మధ్య మధురానగర్ డబల్ లైన్ ఆర్.యు.బి ను, బుడమేరు వంతెన వద్ద ఒక ఆర్.యు.బి ను తీసుకొని వచ్చామన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు అవసరమైనటువంటి ఈ ఆర్.యు.బి, ఆర్.వో.బి లను పట్టించుకోలేదన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే ఆగిపోయిన రైల్వే పెండింగ్ పనులు మొదలు పెట్టడంపై దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే 2009 లో మొదలు పెట్టి పెండింగ్ లో వున్న ఉలవచారు కంపెనీ దగ్గర ఆర్.వో.బి కి టెక్నికల్ క్లియరెన్స్ అన్నీ కూడా ఇప్పటికే పూర్తి అయ్యాయని...నెల రోజుల్లో ఆ పనులు మొదలు కానున్నాయన్నారు. మధురానగర్ పప్పుల మిల్లు వద్ద ఒక %=ాదీ% ని రైల్వే అధికారుల రాష్ట్ర అధికారులతో పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ గొట్టుముక్కల రఘురామ రాజు స్థానిక ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సర్కిల్-2 లో అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన వివిఎంసి ఫైర్ ఆఫీసర్స్

**విజయవాడ,(ఆకాంక్ష న్యూస్) :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శుక్రవారం ఉదయం విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యొక్క సర్కిల్-2 ఆఫీస్, సత్యనారాయణ పురం వద్ద అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమమును వి యం సి ఫైర్ సిబ్బంది నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా సర్కిల్-2 ఆఫీస్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఎక్సటింగుషేర్ వాడి, మంటలను ఎలా ఆర్పాలి, వంటి విషయాలపై అక్కడున్న సిబ్బంది చే చేయించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్-2 కె. ప్రభుదాస్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ %చీ%. వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ %వీ%.రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ తరలింపునకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి సహకరించండి



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్) :** మహంతి మార్కెట్, మ్యాంగో మార్కెట్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ తరలింపునకు విజయవాడ నగరపాలక సంస్థకు సహకరించాలని అన్నారు చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సంజయ్ రత్నకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ %ఖదీచీూ% లత, ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్ నందు చీఫ్ సిటీ ప్లానర్ మహంతి మార్కెట్, మాంగో మార్కెట్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులతో మార్కెట్ తరలింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముందుగా మహంతి మార్కెట్, తదుపరి మ్యాంగో మార్కెట్ అదేవిధంగా రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులను విడివిడిగా పిలిచి వారి మార్కెట్ తరలింపునకు వారికి ఉన్న సమస్యలు తెలుసుకొని వారికి ఎటువంటి సమస్య లేకుండా వారికి ఎటువంటి నష్టం చేకూరకుండా మార్కెట్ తరలింపునకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలపై చర్చించారు.ఈ సమావేశంలో మహంతి మార్కెట్, మాంగో మార్కెట్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులు, విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, టౌన్ ప్లానింగ్ మరియు ఎస్టేట్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

- విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం
- పర్యావరణ పరిరక్షణపై అందరికీ అవగాహన కల్పించాలి.



**విజయవాడ, (ఆకాంక్ష న్యూస్) :** జూన్ 5, 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవంని ఘనంగా నిర్వహించాలని, ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పై విస్తృతంగా అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. మంగళవారం ఉదయం శాఖధిపతులతో, సచివాలయం సిబ్బందితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్లో జూన్ 5, 2025న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణాన్ని సంరక్షించుకునే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అందులో భాగంగా "ప్లాస్టిక్ అవుట్ - ఫ్యాబ్రిక్ ఇన్" అనే అంశంపై ప్లాస్టిక్ వాడకని తగ్గించే దిశగా, మార్కెట్లలో, పబ్లిక్ ప్లేసెస్ లో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకుండా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు వాడే విధంగా ప్రజలకు, వ్యాపారస్తులకు తెలియపరచాలని అన్నారు.విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ సెంటర్ లలో ప్రజల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ సెంటర్లు ప్రజలకు తెలిసే విధంగా వారికి డోర్ టు డోర్ అవగాహన కల్పించాలని అన్నారు.స్వచ్ఛభారత్ హరిత భారత్ లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మూడు నియోజకవర్గాలలోను, మొక్కలు నాటే కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, సచివాలయం స్థాయిలో ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగ్యస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# బాటసారులదాహార్తిని తీరుస్తున్న చలివేంద్రాలు



**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ పోలీసువారి పెట్రోల్ బంకు వద్ద ఆకూరి శ్వేత ఏర్పాటు చేసిన చలివేంద్రం 75వ రోజు సందర్భంగా ద్రాక్ష రసం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని ఆకూరి శ్వేత చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు మజ్జిగ శీతల పానీయాలతో పాటు త్రాగునీరు అందించడం అభినందనీయమని గడ్డం రాజు తెలిపారు.కూటమి ప్రభుత్వం వేసవిని పురస్కరించుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేశాయని దాతలు స్వచ్ఛందంగా రహదారుల వెంట చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, తాగునీరు, శీతల పానీయాలు పంపిణీ చేస్తున్నారని గడ్డంరాజు పేర్కొన్నారు. వేసవి నుండి జీవకోటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మూగజీవాలకు నీటి తొట్టెల ఏర్పాటుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిధులు విడుదల చేసిన విషయంవిధితమేనని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి తొట్టెలు నిర్మాణం చేసి పశుపక్షాదులకు ఈ నీటి తొట్టెల ద్వారా దాహార్తి తీరుస్తున్నారని అన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతున్న కారణంగా వృద్ధులు పిల్లలు బయటకు రాకపోవడం మంచిదని తప్పనిసరి పరిస్థితులలో బయటకు వెళ్లేటప్పుడు వేసవి నుండి రక్షణ కొరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ రక్షణ కవచాలు వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పలనియప్ప రెడ్డి కోటి, యడ్ల పల్లీతిరు నాగ గణేశ్ సునీల్,రియాజ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం, (ఆకాంక్ష న్యూస్) :**మంగళవారం కలెక్టరేట్ లోని చాంబర్ నందు వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు 10మందికి కారుణ్య నియామకాల పత్రాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల్లో 8 మందికి జూనియర్ అసిస్టెంట్, ఇద్దరికీ ఆఫీస్ సభార్డినేట్ ల కింద ఉత్తర్వులు ఇవ్వటం జరిగిందన్నారు అదేవిధంగా అంకితభావంతోలి లిఅప్పగించిన విధులు నిర్వర్తించి, తాము పనిచేస్తున్న శాఖలో అధికారుల మన్ననలు పొందాలని కారుణ్య నియామకాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.